విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



మంగళవారం 28, జనవరి -2025 4 పేజీలు

గుర్తు తెలియని వాహనం ఢీకొని చిరుత పులి మృతి

విశాలాంధ్ర-మర్రిపాడు : మండల పరిధిలోని బాట సింగణపల్లి వద్ద చిరుత మృతితో స్థానికులు హడలిపోతున్నారు. సోమవారం తెల్ల వారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఓ చిరుత తీవ్ర గాయాలతో ప్రాణాలు కోల్పోయింది. ఘటనా స్థలానికి చేరుకున్న అటవీశాఖ అధికారులు దర్యాప్తు చేపడుతున్నారు. ఓ దుప్పిని వేటాడే క్రమంలో అడవిలో నుండి చిరుత రోడ్డు పైకి వచ్చింది. అదే సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని ఆత్మకూరు రేంజర్ రాజశేఖర్ వెల్లడించారు. అలాగే చిరుతకు పోసుమార్టం నిర్వహించి అడవిలోనే దహనం చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. మరో వైపు తరుచూ చిరుత పులుల బెదడతో అక్కడి ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు . గతంలో ఇదే ప్రాంతంలో మూడు చిరుతలు వాహనాల ప్రమాదంలో మృత్యువాత పడ్డాయని స్థానికులు చెబుతున్నారు. జంతువులు అడవిలో నుండి బయటకు రాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

యువగళానికి రెండేళ్లు అభివృద్ధి దిశగా అడుగులు వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఈ తరం యువతకు యవనేత, మంత్రి నారా లోకేష్ ఆదర్శమన్నారు. యువగళం పాదయాత్ర తలపెట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు విడుదల చేసిన ప్రకటనలో ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి శుభాకాంక్షలు తెలిపారు. గూగుల్, టిఎస్‌సి మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్ లాంటి దిగ్గజ పారిశ్రామిక సంస్థలు మన రాష్టంలో 6. 33 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేలా ఒప్పించి తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారని ప్రశంసించారు. ఇటు కుప్పం నుంచి అటు విశాఖపట్నం వరకు సాగిన సుదీర్ఘ పాదయాత్ర ద్వారా లోకేష్ పరిణితి చెందిన నాయకులుగా రాటు తేలారని కొనియాడారు. రాష్టంలోని 97 నియోజకవర్గాలను కవర్ చేస్తూ లోకేష్ పాదయాత్ర సాగితే అందులో 90 శాసనసభ స్థానాలు అభ్యర్థులు గెలిచి కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చేందుకు దోహద పడిందన్నారు.అడుగడుగునా ఆంక్షలు, అరెస్టులు లాంటి నిర్బంధాలను సైతం ఎదుర్కొని 226 రోజులలో 3 వేల 132 కిలోమీటర్లు కాలి నడకన 2 వేల 97 గ్రామాల ప్రజల సాధక బాధలు వింటూ సాగిన యువగళం పాదయాత్రనురాష్ట్ర రాజకీయ ప్రక్షాళన యాత్ర గా అభివర్ణించారు. ప్రస్తుతం విద్యా, మరియు ఐటి శాఖ మంత్రిగా సమగ్రాభివృద్ధి కోసం లోకేష్ చేస్తున్న కృషి ఆయన పాలనా దక్షతకు అద్దం పడుతున్నాయని వేమిరెడ్డి దంపతులు తెలిపారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు కళాశాలపై చర్యలు తీసుకోవాలని

కలెక్టరేట్ ఎదుట విద్యార్థి సంఘాల ఐక్యవేదిక ఆందోళన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేటు కళాశాలపై చర్యలు తీసుకోవాలి - విద్యార్థి అనంతపురంలో జరిగిన సంఘటన సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నెల్లూరు కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా సోమవారం ధర్నానిర్వ హించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి అనంతపురంలో జరిగిన సంఘటన కనపడలేదా లేక మీ క్యాబినెట్లో మంత్రి మౌనం వహిస్తున్నారా?ప్రభుత్వ నిబంధనలనుపాటించకుండా ఒత్తిడితో కూడిన చదువులు చెబుతూ విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్న కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలి అనంతపురంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ మృతిపై సుమోటోగా కేసు తీసుకొని నారాయణ విద్యాసంస్థలపై కేసు నమోదు చేయాలి ఐక్య విద్యార్థి సంఘాల వేదిక ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నానిర్వహించారు. అనంతరం జేసీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ, వైఎస్సార్ ఎస్యూ సంఘాల నాయకులు షేక్ మస్తాన్ షరీఫ్, నరేంద్ర,అర్షిత్ రెడ్డిలు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్, ప్రైవేట్ కళాశాల యాజమాన్యం వారు ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం ఖాతరు చేయకుండా ఇష్టానుసారంగా లక్షల రూపాయలు ఫీజులు రూపంలో వసూలు చేస్తూ ఫీజు కట్టని పక్షంలో వారిని మానసికంగా హింసిస్తూ వారి ఆత్మహత్యలకు కారణం అవుతున్నారని అలాంటి కార్పొరేట్ ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాలో జరిగినటువంటి చరణ్ ఆత్మహత్య కేసును సుమోటోగా స్వీకరించి విచారణ జరిపించి ఆ విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఇంటర్ విద్యార్థులు ప్రాక్టికల్స్ కు ఎంపీసీ బైపీసీ వంటి కోర్సులు చదువుతున్నటువంటి విద్యార్థుల వద్ద నుంచి ఒక్కో సబ్జెక్టు రూ.300 రూపాయల లెక్కన వసూలు చేస్తున్నారు. ఎందుకని విద్యార్థులు ప్రశ్నించగా మీరు ప్రాక్టికల్‌లో పాస్ అవ్వాలి అంటే కచ్చితంగా డబ్బులు చెల్లించాల్సిందేనంటూ కళాశాల యాజమాన్యం వారు విద్యార్థులపై ఒత్తిడి తీసుకొని వస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఇటువంటి కళాశాలలపై విచారణ జరిపి వారి కళాశాలలను గుర్తింపులు రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు పవన్ కిషోర్, నగర అధ్యక్ష కార్యదర్శులు శివం వర్మ, హనీష్ వైయస్సార్ విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు తోఫిక్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం

రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిన యువనేత లోకేష్ : కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర -కావలి : సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం అయిందని, వరల్డ్ ఎకనామిక్ ఫారం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి నిర్వాకానికి అంధకారంలోకి వెళ్ళిన పారిశ్రామిక రంగానికి నూతన వెలుగులు తీసుకురావడం కోసం చంద్రబాబు, లోకేష్ రేయింబవళ్ళు కష్టపడుతున్నారన్నారు. నాడు తెలుగు ప్రజలకు మొదటిసారి ఐటీని పరిచయం చేసి తెలుగువాడి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారని, నేడు మరో ఇన్నొవేషన్ కు చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. ఏఐ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో భేటీ చంద్రబాబు అయ్యారని అన్నారు. అన్ని రాష్ట్రాల ప్రతినిధులు తమ రాష్ట్ర శ్రేయస్సుకై పోటీ పడ్డారు. కానీ చంద్రబాబు మాత్రం రాష్ట్రం కోసమే కాకుండా యావత్ దేశం తరపునే దావోస్ లో నాయకత్వం వహించారన్నారు. ప్రపంచంలోనే అత్యంత తలసరి ఆదాయం గల దేశాల్లో మన దేశాన్ని అగ్రగామిగా నిలపాలని పిలుపునివ్వడంతో పాటు తెలుగువాడి ప్రతిభను మరోసారి పరిచయం చేసేందుకు చంద్రబాబు కంకణం కట్టుకున్నారన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా ఎముకులను కొరికే చలిని సైతం లెక్కచేయకుండా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకురావడానికి దావోస్ నడి వీధుల్లో సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ పడిన శ్రమ సత్ఫలితాలనిస్తున్నాయన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేసే వారికి జరిమానా విధించండి - కమిషనర్ సూర్య

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తూ వీధులను గార్బేజ్ పాయింట్లుగా మారుస్తున్న స్థానికులను గుర్తించి వారికి భారీ జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు పర్యవేక్షణలో భాగంగా స్థానిక 10వ డివిజన్‌లోని 4 సచివాలయాల పరిధిలోని కోదండ రామపురం, కృష్ణ మందిరం, ఉస్మాన్ సాహెబ్ పేట, బ్రాహ్మణ సేవా సమాజం, రామ చంద్రాపురం, శివాలయం, బాబు గిరిజన కాలనీ ప్రాంతాలలో కమిషనర్ సోమవారం పర్య టించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జనావాసాల మధ్య అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదే శించారు. ఖాళీ స్థలాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి పన్నులు వసూలు చేయాలని తెలిపారు. డివిజన్ పరిధిలోని చెత్తకుం డీలు పాతవాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా డివిజన్ వ్యాప్తంగా డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. స్థానిక మద్రాస్ బస్టాండ్ కూడలి ఏసీ సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ సమీపంలోని అన్న క్యాంటీన్ ను కమిషనర్ సందర్శించారు. క్యాంటీన్లో ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ప్రతి ఒక్కరికి టోకెన్ విధానం ద్వారానే ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు కమిషనర్ సూచించారు. విధుల్లో నిర్ల క్ష్యంగా వ్యవహరించినందుకు 8/2, 8/3 వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులకు, శానిటరీ ఇన్స్పెక్టర్‌కు షోకాజు నోటీసులు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్మోహన్ రావు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు

జెన్కోకు బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డు..సంబరాల్లో ప్రాజెక్టు ఇంజనీర్లు, ఉద్యోగులు

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఏపీ జన్కు థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుకు మొదటిసారిగా ఇయర్ ఆన్ ఇయర్ బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డు రావడంతో ప్రాజెక్టులో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి సంబరాల్లో మునిగిపోయారు. ఈనెల 26 రిపబ్లిక్ డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయా రంగాల్లో ప్రతిభ కనబరిచిన ప్రాజెక్టులకు అవార్డులు అందజేశారు.అందులో భాగంగా రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల విభాగంలో మండలంలోని నేలటూరు వద్ద ఉన్న శ్రీ దామోదరం సంజీవయ్య సూపర్ క్రిటికల్ 2,400 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుకు ఏడాది ఇయర్ ఆన్ ఇయర్ బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ సుధీర్ బాబు మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా పబ్లిక్ సెక్టార్ లో నిర్మించిన ప్రాజెక్టు అని, సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు కూడా ఇదేనని తెలిపారు. సుమారు 10 ఏళ్ల కిందట స్టేజ్ వన్, స్టేజ్ టు 800 మెగావాట్లు అనగా రెండు యూనిట్లు కలిపి 1600 మెగావాట్లను విద్యుత్తు ఉత్పత్తి ప్రారంభించడం జరి గిందన్నారు. అలాగే 2020. 2023 మధ్య మూడవ యూనిట్‌ను కూడా నిర్మాణం పూర్తి చేసుకొని ఉత్పత్తిని ప్రారంభించామన్నారు. ప్రస్తుతం మూడు యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయన్నారు. ఉప్పునీటి వాతావరణంలో ప్రాజెక్టు నిర్మాణం జరిగిందన్న అనేక విదుదుడుకులు ఎదుర్కోవాల్సి వచ్చింది అన్నారు. ఈ ప్రాజెక్టు యొక్క ఉద్దేశం ఎమోషనల్ లెవెల్ తగ్గించి, ఎఫిషియన్సీ పెంచడమే అని తెలిపారు. ఏపీ జెన్కో మిషన్‌లో బెస్ట్ డ్యూటీ అనేది ఉంటుందని, బెస్ట్ వరల్డ్ అనే విజన్ కూడా ఉందని ప్రస్తుతం ఈ ప్రాజెక్టు ఆ స్థాయికి చేరుకోవాలని తాను కోరుకుంటున్నాన నీ ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ సహకారం ప్రాజెక్టుకు ఎంతో ఉందని అందువల్లే ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నడపగలుగుతున్నామని ఆయన తెలిపారు. సంస్థ ఎండి తల తాకట్టు పెట్టి బొగ్గును ఈ ప్రాజెక్టుకు ఇస్తున్నామని అందువల్ల జాగ్రత్తగా ప్రాజెక్టును కాపాడాలని కోరడం జరిగిందని అందులో భాగంగానే ప్రాజెక్టులోని పనిచేసే కాంట్రాక్టు కార్మికుడు నుండి సీనియర్ ఇంజనీర్ల వరకు వివిధ రంగాల్లో పనిచేసినటువంటి ప్రతి ఒక్కరి సహకారం కారణంగానే ఈ ప్రాజెక్టుకు ఈ అవార్డు రావడం జరిగింది అన్నారు. బొగ్గు ఆధారిత ప్రాజెక్టు అయినందున బొగ్గు కొరత లేకుండా చేసేందుకై కృష్ణపట్నం పోర్టో ముగ్గ ఉన్న, ఇతర ప్రాజెక్టులలో బుగ్గ ఉన్న సర్దుబాటు చేసి ఉన్నతాధికారుల సహకారంతో ప్రాజెక్టును ఎలాంటి అంతరాయం లేకుండా నడపగలిగామన్నారు. అలాగే తనకు ఇలాంటి సంబరాలు చేసుకోవడం ఇష్టం ఉండదని అయితే ప్రాజెక్టులో పని చేస్తున్న ప్రతి ఒక్కరి అభిప్రాయం మేరకు మాత్రమే ఈ సంబరాలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశానని ఆయన తెలిపారు. సి సుధీర్ బాబు ప్రాజెక్టు గేటు వద్దకు రాగానే ప్రాజెక్టులో పని చేసే ఉద్యోగులు, కార్మికులు ఆయనను టాపు లేని జీపి పై ఎక్కించి ప్రాజెక్టు సీఈ

2లో

సంబరాల్లో ఇంజనీర్లు, ఉద్యోగులు

(మొదటి పేజీ తరువాయి)

చాంబర్ వరకు ఊరేగింపుగా తీసుకొని వెళ్లారు. అలాగే బాణాసంచా పేల్చి ర్యాలీ నిర్వహిస్తూ ప్రాజెక్టులో ఉన్న దామోదరం సంజీవయ్య విగ్రహానికి, జ్యోతి రావు పూలే, సావిత్రి భాయి పూలే , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేస్తూ వారికి నివాళులర్పిస్తూ ర్యాలీ సాగింది. సి కార్యాలయం వద్దకు చేరుకోగానే చీఫ్ ఇంజనీర్ సుధీర్ బాబు ఈ ప్రాజెక్టుకు ఈ అవార్డు తొలిసారిగా రావడంతో భవిష్యత్తులో మరిన్ని అవార్డులు ఈ ప్రాజెక్టుకు రావాలని అందుకు ప్రాజెక్టులో పని చేస్తున్న కింది స్థాయి కార్మికుల నుండి ఉన్నత స్థాయి సీనియర్ ఇంజనీర్ల వరకు సమిష్టిగా కృషి చేయడం వల్లే ప్రస్తుతం అవార్డు వచ్చిందని భవిష్యత్తులో కూడా సమిష్టిగా మరిన్ని అవార్డులు ఈ ప్రాజెక్టుకు రావాలంటే అందరం సమస్యగా కృషి చేయాల్సి ఉంటుందని ఆయన ఉద్యోగులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఈఈ, డిఈ,ఏడి, ఏఈ, హెచ్ఆర్ ప్రాజెక్టు హెడ్, అకౌంట్స్, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు.

టిట్కో ఇండ్ల వద్ద నేరాలను అరికట్టాలి-ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పిజిలానిఖాన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు నగరంలో కొన్ని వేల మంది ప్రజలు టిట్కో గృహాలలో నివసిస్తున్నారు.అందులో ప్రధానంగా నెల్లూరు రూరల్ పరిధిలోని,అక్కచెరువుపాడు, భగత్ సింగ్ కాలనీయందుటిట్కో గృహాలలో నిరుపేదలైన ప్రజలు అధికంగా నివసిస్తున్నారు. ప్రధానంగా రూరల్ మండలం, అక్కచెరువుపాడు నందు కొంతమంది ఆకతాయిలు, బహిరంగ మద్యపానం, ధూమపానం సేవిస్తూ,దొంగతనాలు చేస్తూ,ప్రజల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారు. దీని మీద స్థానికులతో కలసి ఏఐటియుసి. జిల్లా అధ్యక్షులు పి. జిలానిఖాన్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు ఆధ్వర్యంలో నెల్లూరు నగర డిఎస్పి ను కలసి సమస్య పరిస్కారం కొరకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిలానిఖాన్ మాట్లాడుతూ, టిడ్కో లో జరుగుతున్న నేరాలు, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలు మీద గతంలోపలుసార్లు పోలీసులకు, ప్రభుత్వ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంజరిగింది . అయినా ఈ ఆగడాలు ఆగడం లేదు.శుక్రవారం(24వ తేదీ),తెల్లవారు జామున అక్క చెరువుపాడు లో గల టిడ్కో ఇళ్ల ముందు పార్కింగ్ చేసి ఉన్న ఏడు ఆటోలకు బ్యాటరీలు,టైర్లు, వివిధ రకాల స్పేర్ పార్టు దొంగలించడం జరిగింది. దీని మీద స్థానికులను తీసుకుని సిపిఐ నగరసమితి ఆధ్వర్యంలో గతంలో ఐదవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. అయినా పోలీసు చర్యలు అంతత మాత్రంగా ఉన్నవి. టిడ్కో గృహాలు ఉన్న ప్రాంతాల్లో అక్కడ ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటు చేస్తే అక్కడ నివసిస్తున్న ప్రజలు ప్రశాంతం గా నివసించగలరు. ఎటువంటి ఆకతాయి వేధింపులు లేకుండా పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటు చేయగలరు.దీని మీద కూడ తమరు దృష్టి సారించి పరిష్కార దిశ గా చర్యలు తీసుకోగలరని, తమరు ప్రత్యేక శ్రద్ధ చూపాలని డిఎస్పిని కోరడం జరిగినది. డిఎస్పి కూడా సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాళ్లు,వివనజమ్మ, షేక్. సోఫియా, సాయిలత,ఎస్.కె సుహానా,జ్యోతి స్థానికులు పాల్గొన్నారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, బ్రాంచ్ ఆఫీస్ : 51/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్‌నగర్, రెవిన్యూ కాలనీ, వార్డ్ నం.51, విద్యుత్ భవన్ ఎదుట, ఆంధ్రాబ్యాంక్ పైన, కర్నూలు-518002. CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-4-ఎ [(నిబంధనల 8(6) చూడుము)] ఇ-వేలం మరియు విక్రయం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం-4-ఎ), (నిబంధన 8(6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ , 2002 (ఇకమీదట "చట్టం") కింద 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015 వద్ద కార్పొరేట్ కార్యాలయం మరియు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్. డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008 నందు బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్)కి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. బకాయిలను రాబట్టుకునేందుకు హెచ్‌హెచ్‌ఎఫ్ అధీకృత అధికారి ("ఏఓ") "ఎక్కడ ఉన్నది ఉన్నట్లు & ఏముంటే అది ప్రాతిపదికపై" విక్రయించే హక్కుతో చట్టంలోని 13(12) కింద జారీ చేసిన నోటీసు ప్రకారం స్వాధీనం చేసుకున్న ఈ కింద పేర్కొన్న రుణ ఖాతాల్లో హామీగా పెట్టబడిన ఆస్తి/లను విక్రయించెదరు. దిగువ సంతకందారు వెబ్‌సైట్: www.bankeauctions.comలో ఏర్పాటు చేసిన ఇ-వేలం వేదిక ద్వారా విక్రయాన్ని నిర్వహించెదరు.

వ. సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/రుణఖాతా సంఖ్య	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	మొత్తం బకాయి	స్వాధీనత తేదీ	రిజర్వు ధర	ఆస్తి తనిఖీ చేసే తేదీ
1.	1. శ్రీమతి కుమ్మరగుంట పుష్ప భర్త కంటిపల్లి పురుషోత్తం ...రుణగ్రహీత, 2. శ్రీ కంటిపల్లి పురుషోత్తం తండ్రి కె.పెంచలయ్య ...సహ-రుణగ్రహీత. నివాసం: ఆర్/ఓ, పెట్లూరు (వి), వెంకటగిరి (ఎం), ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524407. లోన్ అక్కౌంట్ నం. : AP/NLR/NLOR/A0000000379.	27-07-2024 & రూ. 6,69,843.	మొత్తం బకాయి 23-01-2024 నాటికి రూ.7,41,240	15-11-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.14,23,125. ఇఎండి మొత్తం: రూ. 1,42,312.	10-02-2025 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 04-03-2025 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 05-03-2025 ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వెంకటగిరి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, వెంకటగిరి మండలం, పెట్లూరు రెవెన్యూ, సర్వే నెం: 46, డి.నం:2-147, అసెస్‌మెంట్ నం:258, ఆర్.సి.సి. పైకప్పు ఇల్లు, ఎ.సి.సి షీట్స్ హౌస్, భూమి సరిహద్దులు: తూర్పు: రోడ్డు పశ్చిమం: కంతిపల్లి శ్రీనివాసులు ఇల్లు ఉత్తరం: కంతిపల్లి పెంచలయ్య భూమి దక్షిణం: రహదారి. ఈ సరిహద్దులలో తూర్పు-పశ్చిమం:62.8 చ.అ., ఉత్తరం-దక్షిణం:27 అడుగులు. 1694.25 చ.అ.లు, లేదా 23.53 అంకణాలు లేదా 188.25 చదరపు గజాల విస్తీర్ణంలో అన్ని అనుభవ హక్కులతో 480 చదరపు అడుగుల ఆర్.సి.సి. పైకప్పు ఇల్లు, 81 చ॥ అ॥ల ఎ.సి.సి. షీట్ల ఇల్లు. ఇందులోని స్థిర తలుపులు, డోర్ ఫ్రేమ్‌లు, విండోస్ సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ నెం: 590 మొదలైనవి.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎక్కౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎక్కౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎక్కౌంట్ నెం:- HHFLTDAPNLRNLORA379, ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
2.	1. శ్రీ పలికల కృష్ణయ్య, తండ్రి లేటు వి.సుబ్బయ్య....రుణగ్రహీత, 2. శ్రీమతి పలికల గీతమ్మ భర్త పలికల కృష్ణయ్య...సహ-రుణగ్రహీత. ఇద్దరి నివాసం: ఆర్/ఓ హెచ్.నం: 2-90/3, తూర్పు వీధి, బంగారుపేట (వి), వెంకటగిరి (ఎం) నెల్లూరు జిల్లా, పిన్‌కోడ్: 524404. లోన్ అక్కౌంట్ నం. : AP/NLR/VERN/A000000148	24-08-2024 & రూ. 7,02,264	మొత్తం బకాయి 23-01-2024 నాటికి రూ.7,94,695.	15-11-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.21,85,600. ఇఎండి మొత్తం: రూ. 2,18,560.	20-02-2025 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 04-03-2025 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 05-03-2025 ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వెంకటగిరి మండలం, బంగారుపేట గ్రామ పంచాయితీ, తూర్పు వీధి దక్షిణ భాగంలో దేశవాళి పెంకుల ఇల్లు, పెరడు, స్థలం మొదలైనవి, సర్వే నం. 100, డోర్ నం. 2-149/150, ప్రస్తుతం వెంకటేశ్వర స్వామి దేవాలయం వీధి, బంగారుపేట. సరిహద్దులు: తూర్పు: ఈ ఆస్తి మరియు చెంజి వెంకటేశ్వర్లు ఇంటి మధ్య ఉమ్మడి గోడ పశ్చిమం: ఈ ఇల్లు మరియు బనిసెట్టి వెంకటేశ్వర్లు ఇంటి మధ్య ఉమ్మడి గోడ, ఉత్తరం: చావడి వీధి, దక్షిణం: గోమనేత్ర. ఈ సరిహద్దుల పరిధిలో 169 చదరపు గజాలు లేదా 142.12 చదరపు మీటర్ల స్థలం. దానిలో అన్ని అనుభవ హక్కులతో 502 చదరపు అడుగుల విస్తీర్ణంలోదేశవాళి పెంకుల ఇల్లు.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎక్కౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎక్కౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎక్కౌంట్ నెం:- HHFLTDAPNLRVERNA148, ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
3	1. శ్రీమతి చిన్నపట్ల వెంకటరత్న కుమారి తండ్రి తలతం అయ్యప్ప, ...రుణగ్రహీత, నివాసం: ఆర్/ఓ:12185, మల్లమ్మ గుడి వీధి, వెంకటగిరి టౌన్(వి), నెల్లూరు, జిల్లా, ఎ.పి. పిన్‌కోడ్-524132. 2. శ్రీమతి రావూర్ స్వప్న భర్త రావూర్ శివ కృష్ణ, ...సహ-రుణగ్రహీత. నివాసం: ఆర్/ఓ, హెచ్.ఎన్.ఓ: 11-59/3, కోపు వీధి, యోగిమల్లవరం, చిత్తూరు జిల్లా, ఎ.పి., పిన్ కోడ్: 517503. లోన్ అక్కౌంట్ నం. : AP/NLR/VERN/A0000000128.	31-07-2024 & రూ. 21,38,193.	మొత్తం బకాయి 23-01-2024 నాటికి రూ.22,43,397	15-11-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.31,18,800. ఇఎండి మొత్తం: రూ. 3,11,880	10-02-2025 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 04-03-2025 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 05-03-2025 ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: శ్రీ. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వెంకటగిరి సబ్ రిజిస్ట్రేషన్, వెంకటగిరి మునిసిపాలిటీ, చెవిరెడ్డిపల్లి గ్రామ రెవెన్యూ, పట్టా నం:151, సర్వే నెం:36/1, మల్లమ్మ దేవాలయం వీధి, డి.నం:12/276 సమీపంలో, (ఆర్.సి.సి భవనం ప్లాట్ నెం: 42, ఖాళీ స్థలం సరిహద్దులు- తూర్పు: రోడ్డు పడమర: ప్లాట్ నెం: 59, ఉత్తరం: ప్లాట్ నెం: 43, దక్షిణం: ప్లాట్ నెం:41, తూర్పు &పడమర 45 అడుగులు, ఉత్తరం & దక్షిణం 24 అడుగుల కొలతలతో ఈ సరిహద్దుల పరిధిలో అన్ని అనుభవ హక్కులతో 1080 చ.అడుగులు లేదా 120 చదరపు గజాల ఖాళీస్థలం.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎక్కౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎక్కౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎక్కౌంట్ నెం:- HHFLTDAPNLRVERNA128, ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
4	1. శ్రీ చిట్యాల కొండయ్య, తండ్రి సి.నరసింహుడు... రుణగ్రహీత, 2. శ్రీమతి చిట్యాల లక్ష్మీదేవి భర్త చిట్యాల కొండయ్య, ...సహ-రుణగ్రహీత. ఆర్/ఓ, హెచ్.నం. 5-1-20, పాతూరు వీధి, ఆళ్లగడ్డ (వి&ఎం), కర్నూలు జిల్లా, పిన్‌కోడ్: 518543. 3. శ్రీమతి చిట్యాల వెంకటలక్ష్మి, తండ్రి చిట్యాల కొండయ్య.... సహ-రుణగ్రహీత ఆర్/ఓ.. ఎం.ఐ.జి 2-65, హౌసింగ్ బోర్డు కాలనీ, నంద్యాల (వి&ఎం), కర్నూలు జిల్లా, పిన్‌కోడ్: 518501. లోన్ అక్కౌంట్ నం. : AP/KNL/NNDL/A000000017and AP/KUR/KURL/A000000548	24-09-2020 & రూ. 9,97,843	మొత్తం బకాయి 27-01-2025 నాటికి రూ.8,96,481.	11-01-2022 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.15,73,853. ఇఎండి మొత్తం: రూ.1,57,385/-	20-02-2025 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 04-03-2025 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 05-03-2025 ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: కర్నూలు రిజిస్ట్రేషన్‌జిల్లా, ఆళ్లగడ్డ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఆళ్లగడ్డ నగర పంచాయతీలో, ఆళ్లగడ్డ వార్డునం:5లో 5-1-20 నం. ఆధారంగా ఉన్న ఇల్లు. విస్తీర్ణం: 117.05 చదరపు గజాలు, సర్వే నం: 165/1, పాత వార్డు నం:5, కొత్త వార్డు నం: 11 (పాటూరు వీధి) కొలతలు: తూర్పు-పడమర: 58.75 అ॥లు, ఉత్తరం-దక్షిణం: 18 అ॥లు. హద్దులు: తూర్పు: ప్రజా రాస్తా, పడమర: గొల్ల సుబ్బరాయుడు భవనం, ఉత్తరం: గొల్ల మూగిరెడ్డి గుడిసె, ఖాళీ జాగా, దక్షిణం: రాస్తా.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎక్కౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎక్కౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎక్కౌంట్ నెం:- HHFLTDAPKNLNNDLA17, ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					

ఆన్‌లైన్ ఇ-వేలం విక్రయానికి సంబంధించిన నిబంధనలు మరియు షరతులు: 1. ఆస్తి "ఎక్కడ ఉన్నది ఉన్నట్లు & ఏదైతో ఉందో అది & రికోర్స్ బేసిస్ లేని ప్రాతిపదికపై" విక్రయించబడును. అటువంటి విక్రయం ఎలాంటి వారెంటీలు & నష్టపరిహారం లేకుండా ఉంటుంది. 2. ఆస్తి / ఆస్తుల వివరాలు (అనగా. ఈ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు ఏదైనా లోపం, తప్పుడు స్టేట్‌మెంట్ లేదా విస్మరించడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ జవాబుదారీగా కాదు. వాస్తవంగా ఉన్న విస్తీర్ణం& కొలతలు భిన్నంగా ఉండవచ్చు. 3.సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా జారీ చేయబడిన ఇ-వేలం విక్రయ నోటీసు.. సాధారణ ప్రజానీకానికి బిడ్‌లను సమర్పించమని కోరుతూ ఆహ్వానం. ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ పక్షాన ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు పరిగణించబడదు. సెక్యూర్డ్‌క్రెడిటార్ వద్ద దస్తావేజుల నకళ్లను పరిశీలించాలని, బిడ్‌లను సమర్పించే ముందు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి / ఆస్తులు మరియు క్లెయిమ్‌లు / ఆస్తిపై ప్రభావం చూపే బకాయిల ప్రస్తుత స్థితి గురించి స్వతంత్ర విచారణలు / తగిన శ్రద్ధ వహించాలని ఆసక్తిగల బిడ్డర్లకు సూచించడమైనది. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే ఉంటుంది లేదా వేలం ఏర్పాటు చేస్తున్న సర్వీస్ ప్రొవైడర్ M/sC1 IndiaPrivate Limited, వారు ఇ-వేలం ప్లాట్‌ఫాం ద్వారా మొత్తం వేలం ప్రక్రియను ఏర్పాటు చేసి, సమన్వయం చేస్తారు. 5. బిడ్డర్లు తమ ఎంపిక స్థలం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సొంత సిస్టమ్ స్తంభించడం, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. ఇ-వేలం వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం ఉద్దేశిత బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ ఎం/ఎస్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం-68, 3వ అంతస్తు సెక్టార్ 44 గుర్గావ్ హర్యానా -122003 (సంప్రదించు నం. 7291981124, 25 26), సహాయ ఇ-మెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి. ధరణి కృష్ణ, మొబైల్: 9948182222. ఇ-మెయిల్: andhra@c1india.com ను సంప్రదించవచ్చును. 7. ఇ-వేలం విక్రయంలో పాల్గొనే బిడ్డర్లు ముందుగా https://www.bankeauctions.com లో తమ పేరును నమోదు చేసుకుని వినియోగదారు ఐడీ,పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుంచి పాస్‌వర్డ్‌ను స్వీకరించిన వెంటనే దానిని మార్చుకోవాలని ఉద్దేశించిన బిడ్డర్లు సూచించడమైనది. 8. ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధర లో 10శాతం (పైన పేర్కొన్నది) ఉండే రీఫండ్ చేయదగిన ఎర్నెస్ట్ మనీడిపాజిట్ (ఇఎండి)ని డిపాజిట్ (పైన పేర్కొన్నది) చేయాలి. డిమాండ్‌డ్రాఫ్ట్/ /నెఫ్ట్/ఆర్టీజీఎస్ ద్వారా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరిట చెల్లించాలి. 9. ఉద్దేశించిన బిడ్డర్లు సీలు వేసిన కవర్‌లో ఇఎండి కోసం తీసిన డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు సరిగా పూర్తి బిడ్ ఫారం (https://www.bankeauctions.com లో అందుబాటులో ఉన్న ఫార్మాట్)ను అధీకృత అధికారి హెచ్‌హెచ్‌ఎఫ్ రీజినల్ ఆఫీస్, డోర్ నం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్‌కాలనీ మెయిన్‌రోడ్, ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520008కు పంపవచ్చును. సీలు వేసిన కవర్‌పై "పైన పేర్కొన్నట్లుగా ఆస్తి కొరకు రుణ ఖాతా సంఖ్యలో ఇ-వేలం వేలంలో ఇ-వేలం వేలంలో పాల్గొనడానికి బిడ్" అని రాయవలెను.10. ఈ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనేందుకు సర్వీస్ ప్రొవైడర్ M/SC1India Pvt Ltd కి ఆ బిడ్డర్‌లను మాత్రమే అనుమతించడానికి ఇఎండితో బిడ్‌ల సమర్పణ చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి అతనికి అందిన బిడ్‌లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్‌ల (పైన పేర్కొన్న రిజర్వు ధర కంటే ఎక్కువ ధరను కోట్ చేసి, సెక్యూర్డ్‌క్రెడిటార్‌కు పేర్కొన్న ఇఎండీని చెల్లించిన వారు) వివరాలను నిర్ధారిస్తారు. 11. అర్హత పొందిన బిడ్డర్‌ల మధ్య అర్హత పొందిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి బిడ్డింగ్ ప్రారంభమవుతుంది. బిడ్డింగ్ ప్రక్రియలో ప్రతిసారీ "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది. అనగా చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేస్తే ప్రతిసారీ ఇ-వేలం ముగింపు సమయం 10 నిమిషాలు స్వయంచాలకంగా పొడిగించబడుతుంది. 12.ఒకసారి వేసిన బిడ్‌లు రద్దు చేయబడవు లేదా ఉపసంహరించబడవు. బిడ్డర్‌కు ఇచ్చిన వినియోగదారు ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతను మాత్రమే చేసినవిగా పరిగణించబడతాయి. 13. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడేందుకు తాను కోట్ చేసిన బిడ్ యొక్క తుది మొత్తాన్ని అధీకృత అధికారి, ప్రాంతీయ కార్యాలయం నం. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - ఆఫీస్, డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా. విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-520008 మరియు సర్వీస్ ప్రొవైడర్‌కు ఇ-మెయిల్ ద్వారా ధృవీకరించాలి. 14.విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన అదే రోజున బిడ్ మొత్తంలో 25% (ఇఎండితో సహా) డిపాజిట్ చేయాలి మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% విక్రయించిన తేదీ నుండి 15 రోజులలోపు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి/పే ఆర్డర్/నెఫ్ట్/ఆర్టీజీఎస్/చెక్ ద్వారా చెల్లించాలి. 15. విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోగా పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలం అయినట్లయితే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (ఇఎండీతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి మళ్లీ అమ్మకానికి ఉంచబడుతుంది.16. విజయవంతమైన బిడ్డర్ యొక్క అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన సంపూర్ణ అభీష్టానుసారం, బిడ్ మొత్తంలోని మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి రాతపూర్వకంగా మరింత సమయాన్ని మంజూరు చేయవచ్చు. 17.విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% టీడీఎస్ చెల్లించాలి (విక్రయానికి వచ్చిన ఆదాయంలో) మరియు అధీకృత అధికారికి టీడీఎస్ సర్టిఫికేట్‌ను సమర్పించాలి మరియు అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని రోజులలోపు లేదా అధీకృత అధికారి సరిపోతుందని భావించి పొడిగించిన ఇతర సమయంలో ఇఎండీ సర్దుబాటు చేయడం ద్వారా అమ్మకపు ధర మొత్తాన్ని (1% టీడీఎస్ తగ్గింపు తర్వాత) చెల్లించాలి. విఫలమైతే ధరావత్తు సొమ్ము డిపాజిట్ జప్తు చేయబడుతుంది. 18. మున్సిపల్/పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏదైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) విక్రయ ధృవీకరణపత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధ బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్లు వేయబడతాయి. 19. మొత్తం కొనుగోలు ధర/బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అప్పై అన్నిపన్నులు/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా ఆథరైజ్ ఆఫీసర్ ద్వారా సేల్ సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది. 20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీల కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఏ కారణం చెప్పకుండానే ఈ-వేలం విక్రయ ప్రక్రియలను వాయిదా వేయవచ్చు / రద్దు చేయవచ్చు. ఒకవేళ ఇ-వేలం విక్రయాల షెడ్యూల్‌ను షెడ్యూల్ చేసిన విక్రయ తేదీ నుండి 30 రోజులలోపు తరుపరి తేదీకి వాయిదా వేసినట్లయితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 22. అధీకృత అధికారి నిర్ణయం అంతిమమైనది, ప్రశ్నించడానికి వీలులేనిది. 23. బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లందరూ ఇ-వేలం విక్రయం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి, అర్థం చేసుకున్నట్లు భావించబడతారు మరియు వాటికి కట్టుబడి ఉండాలి. 24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ ఎం.రామకృష్ణమూర్తి (సీపీఎల్), మొబైల్ నం: 9515154512 సంప్రదించవచ్చును. 25. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, యొక్క నిబంధన 8(6)కు అనుగుణంగా పైన పేర్కొన్న తేదీ, సమయంలో వేలం విక్రయాన్ని నిర్వహించడం గురించి, రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారులకు ఈ ప్రచురణ 30 (ముప్పై) రోజులుగా నోటీసుగా భావించవలెను.

ప్రదేశము: నెల్లూరు, తేదీ: 28-01-2025

సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు/జాగ్రత్తలు: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్ వేయడాన్ని బిడ్డర్లు వారి సొంత శ్రద్ధతో నివారించుకోవాలి. బిడ్డర్‌కు సంబంధించి ఏదైనా లోపాలు/వైఫల్యం (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వంటివి ఉన్నట్లయితే హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/విద్యుత్ సరఫరా బ్యాకప్ వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన ఇంకా ఏమైనా చేసుకోవాలని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. తద్వారా వారు అటువంటి పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

కూటమి ప్రభుత్వంలో పంచాయతీల అభివృద్ధి

విశాలాంధ్ర-ముత్తుకూరు : గత ఐదేళ్ల వైసిపి పాలనలో గ్రామపంచాయతీలు అభివృద్ధి జరగలేదని అందువల్లే ప్రతి పంచాయితీ నీ కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. సోమవారం మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీ గురవయ్య సాల గిరిజన కాలనీలో ఆయన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలోపంచాయతీలకు నిధులు లేకుండా చేశారని, కేంద్రం ఇచ్చిన ఫైనాన్స్ నిధులను సైతం దారి మళ్ళించడం జరిగిందని, పంచాయతీ కాలువలు తవ్వకాలు జరిగి కాంట్రాక్టులు తీసుకున్నారు గాని వాటిపైన కనీసం మూతలు కూడా వేసినటువంటి పరిస్థితి లేదు లేదన్న రు.. అదే విధంగా అట్టడుగున ఉన్న గిరిజనులకి రేషన్ కార్డులు గానీ, ఆధార్ కార్డులు గానీ, ఓటర్ కార్డులు గాని ఇప్పిచ్చినటువంటి పరిస్థితి లేదు కనీసం గుడిసెల్లో నివాసం ఉండే వాళ్ళకి సొంత ఇంటిని నిర్మించి ఇచ్చినటువంటి పరిస్థితి కూడా లేని పరిపాలన వైసీపీ నాయకులు చేయడం జరిగింది అన్నారు.ఆయన బాటలో మేమంతా కూడా గ్రామాలలో సమస్యలను పరిష్కరించుకుంటూ కూటమి ప్రభుత్వంలో మా వంతు మేము నీతి నిజాయితీగా పని చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజలకి ఎప్పుడు అందుబాటులో ఉంటాం అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు ,ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం ,సందూరి శ్రీహరి ,బోలా అశోక్, మస్తాన్, కిషోర్,సుమన్, చిన్న,శ్రీను,రహమాన్, పాల్గొన్నారు.

విఎస్‌యూలో ఇంటర్-కాలేజియేట్ పురుషుల క్రీడల టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో ఇంటర్-కాలేజియేట్ పురుషుల క్రీడల టోర్నమెంట్‌ను వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎస్. విజయ భాస్కర రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "క్రీడలు విద్యార్థుల శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా, మానసిక ఉత్తేజానికి కూడా కీలకమైనవి. సమగ్ర వికాసానికి క్రీడలు చాలా అవసరం. టోర్నమెంట్‌లో పాల్గొనే ప్రతి బృందానికి శుభాకాంక్షలు తెలియజేసి, "క్రీడాస్ఫూర్తితో పోటీ పడండి, విజయం సాధించాలనే పట్టుదలతో ముందుకు సాగండి" అని సూచించారన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ సి.హెచ్. వెంకటరాయులు టోర్నమెంట్ నిర్వాహకులు డాక్టర్ పి. నారాయణరాజు, విశ్వవిద్యాలయ పిడి డాక్టర్ ఏ. ప్రవీణ్ కుమార్, 13 కళాశాలల కోచ్‌లు పిడీలు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి శోకాస్ నోటీసులు

విశాలాంధ్ర-ఉదయగిరి : వెంగళరావు నగర్ సచివాలయ పరిధిలో జరిగిన ఘనతంత్ర దినోత్సవం వేడుకలకు హాజరుకాని నలుగురు సచివాలయ సిబ్బందికి నోటీసులు జారీ చేసినట్లు ఎంపీడీవో ఏ అప్పాజీ ఓ ప్రకటనలో తెలిపారు.

నారా లోకేష్ యువగళం పాదయాత్రకు రెండేళ్లు : కేక్ కట్ చేసిన పార్టీ నేతలు

విశాలాంధ్ర-కందుకూరురూరల్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యా, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర తొలి అడుగు పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కందుకూరు టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నారా లోకేష్‌కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.నారా లోకేష్ యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పు వచ్చిందన్నారు.జగన్ వైసీపీ పార్టీ తుడిచి పెట్టి పోవడానికి రెండు సంవత్సరాల క్రితం ఇదే రోజున తొలి అడుగు పడిందని తెలియజేశారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో యువత,నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులు పడుతున్న కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా ముందుకు సాగారన్నారు.ఈ కార్యక్రమంలో దామా మల్లేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు వడ్డెళ్ళ రవిచంద్ర బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుమ్మా శివ, బైరపనేని రమణయ్య, బొద్దులూరి కొండలరావు రావుల రవి, మన్నం కృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు..

గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమీషన్ విజయవాడ వారి సమక్షంలో

ఎఫ్.ఎ.ఐ.ఎ.నెం.675/2024 ఇన్

ఎఫ్.ఎ.నెం. 375/2024 ఇన్ సి.సి. నెం.61/2020

వీరి మధ్య :

M/s హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్ (ఈస్ట్రన్‌వైల్ హెచ్.డి.ఎఫ్.సి. లిమిటెడ్) దాని బ్రాంచి మేనేజర్, ఆర్వీ హౌస్, గ్రౌండ్ ఫ్లోర్, రామకృష్ణానగర్, చిల్డ్రన్స్ పార్క్, మెయిన్‌రోడ్డు, నియర్ కృష్ణ మందిరం, నెల్లూరు - 524003.

... అప్పీలెంట్స్/ వ్యతిరేక పార్టీలు

మరియు

1. శ్రీమతి నూకతోటి మాధవి భర్త: లేటు నూకతోటి నాగరాజు హిందు, ఇంటి నెం. 2-543/9, ఎన్‌టిఆర్ బొమ్మ వెనుక, పెద్ద చెరుకూరు, నెల్లూరు జిల్లా - 524 002.
2. శ్రీ నూకతోటి భార్గవ్ తండ్రి లేటు నూకతోటి నాగరాజు హిందు, ఇంటి నెం. 2-543/9, ఎన్‌టిఆర్ బొమ్మ వెనుక, పెద్ద చెరుకూరు, నెల్లూరు జిల్లా - 524 002.
3. శ్రీ నూకతోటి నిషిత తండ్రి లేటు నూకతోటి నాగరాజు హిందు, ఇంటి నెం. 2-543/9, ఎన్‌టిఆర్ బొమ్మ వెనుక, పెద్ద చెరుకూరు, నెల్లూరు జిల్లా - 524 002.

.. ఇంకొక ఇద్దరు

- ప్రతివాదులు (1 నుండి 5)

నోటీసు

గౌరవనీయ జిల్లా కమీషన్ నెల్లూరు వారిచే సి.సి. 61/2020లో పాస్‌చేసిన ఉత్తర్వులపై, పైన తెలిపినటువంటి అప్పిలెంట్స్ అప్పీలు దాఖలు చేసినారు. అది గౌరవనీయ రాష్ట్ర కమీషన్ నందు ఎఫ్.ఎ.ఐ.ఎ. నెం. 675/2024 ఇన్ ఎఫ్.ఎ. నెం. 375/2024గా నెంబరు అయినది. ఈ యొక్క అప్పీలు నందు ప్రతివాదులుగా అయినటువంటి 1 నుండి 3 వారికి కోర్టు వారి నుండి నోటీసులు తమరికి అందనందువలన గౌరవనీయ రాష్ట్ర కమీషన్, విజయవాడ వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన వేయడమైనది. ఈ విషయం మేరకు తమకు గౌరవనీయ రాష్ట్ర కమీషన్, విజయవాడ వారి కోర్టులో ది.24-02-2025న ఉ.10.30 ని॥లకు మీరు స్వయంగా కానీ లేదా మీ యొక్క ప్లీడరు ద్వారా కానీ హాజరు కావల్సిందిగా మిమ్ములను ఆదేశించడమైనది. తమరు అనగా పైన ప్రతివాదులుగా తెలిపినటువంటి (1 నుండి 3) కోర్టు నందు హాజరు కాని యెడల విషయం మీ పరోక్షమున విచారించబడి మరియు నిర్ణయించబడును.

(గౌరవనీయ రాష్ట్ర కమీషన్, విజయవాడ ఉత్తర్వుల ప్రకారం ప్రచురించబడినది)

శ్రీ చలసాని అజయ్‌కుమార్, అడ్వకేట్
జగడం వారి వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2
ఫోన్ : 98481 28444
mail id : adv.chalasani@gmail.com

గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమీషన్ 1వ ఫ్లోర్, సాయి టవర్స్, అశోక్ నగర్, కానూరు, విజయవాడ

ఎఫ్.ఏ.నెం.58/2024 ఇన్ సి.సి. నెం.61/2020

(జిల్లా వినియోగదారుల కమీషన్, నెల్లూరు)

బిట్వీన్:

హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెండ్ మరియు ఇంకొకరు. ... అప్పిలెంట్స్

మరియు

1. నూకతోటి మాధవి
2. నూలతోటి భర్గవ్ అలియస్ నూకతోటి భార్గవ్
3. నూకతోటి నిషిత మరియు ఇంకొకరు

... రెస్పాండెంట్స్

టు రెస్పాండెంట్స్ నెం. 1 టు 3:

1. నూకతోటి మాధవి భర్త: లేటు నూకతోటి నాగరాజు
2. నూలతోటి భర్గవ్ అలియస్ నూకతోటి భార్గవ్, తండ్రి లేటు నూకతోటి నాగరాజు
3. నూకతోటి నిషిత, తండ్రి లేటు నూకతోటి నాగరాజు, వయసు 11 సం॥లు. మైనరుగాన రిప్రజంటెడ్ బై నేచురల్ గార్డియన్ తల్లి నూకతోటి మాధవి.

(రెస్పాండెంట్స్ 1 టు 3 వార్ల నివాసం డోర్.నెం.2-543/9, ఎన్‌టిఆర్ విగ్రహం వెనుపైపు, పెద్ద చెరుకూరు, నెల్లూరు జిల్లా - 524 002.

పై అప్పీలునందు అప్పీలెంట్స్, రెస్పాండెంట్సు నెం. 1 టు 3 అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా నోటీసు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీయొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టువారు ది.24-02-2025వ తేదీకి అప్పీలును వాయిదా వేసియున్నారు. కావున మీరు ది.24-02-2025వ తేదీన ఉ.10.30 గం.లకు పైకోర్టువారి ఎదుట స్వయముగా హాజరై ఆక్షేప ణలు ఉన్నచో తెలుపుకోవలయును. లేనియెడల సదరు అప్పీలును మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది. 24-02-2025.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం //

D. RAVI KIRAN, ADVOCATE
Flat No: TF-1. Surya Apartments,
Fortune Murail Park Lane,
Revenue Colon|y, Moghalrajpuram,
VIJAYAWADA-520 010, A.P.
Mobile No: 94401 57690

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

VASTU HOUSING FINANCE

యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఏ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (వెస్ట్), ముంబయి-400015. మహారాష్ట్ర.

CIN No.: U65922MH2005PLC272501

స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారులు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్కఅధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగిచెల్లించవలసిందిగా దిగువ పేర్కొన్న రుణగ్రహీలను కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలంచెందిన కారణంగా, దిగువ సంతకందారు సదరు రూల్‌లోని రూల్ 9తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తినిక్రింద పేర్కొన్న తేదిన స్వాధీనంలోకి తీసుకున్నారు. ప్రధానంగా రుణగ్రహీత & హామీదారులు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఎవరైనా ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ వారికి సంబంధిత బ్రాంచ్‌కు దిగువ మొత్తాలు మరియు దానిపై వడ్డీ, ఖర్చులను చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లాన్ నెం.	డిమాండ్ నోటీసు తేది & మొత్తం	ఆస్తి వివరణ	స్వాధీనతా తేది & రకం
1	కుదుమల రాధమ్మ, కుదుమల శ్రీనివాసులు LP0000000035482 & LP0000000064603	24-ఆగస్టు-24 రూ.1557064 & రూ.562063., 24-ఆగస్టు-24 నాటికి	సర్వే నెం. 322-బి, అస్సెస్మెంట్ నెం. 581, పుడిపర్తి గ్రామం, జి.పి. వెంకటాచలం మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, సర్వేపల్లి, వెంకటాచలం, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, 524321., ఉత్తరం : రోడ్, దక్షిణం : అలపాక మల్లికార్జున యొక్క ఇల్లు, తూర్పు : రోడ్, పడమర : కుదుముల బాబయ్య యొక్క ఇల్లు.	లాంఛనప్రాయంగా 22, జనవరి 2025న స్వాధీనంలోకి తీసుకోబడినది
2	షేక్ అమానుల్లా, షేక్ షిరీన్ LP0000000143451	20-సెప్టెంబర్-24 రూ.1073236., 16-సెప్టెంబర్-24 నాటికి	సర్వే నెం. 25ఎ, డోర్ నెం. 1/సి/5/109, అస్సెస్మెంట్ నెం. 1031104509, గుడిపల్లి ఏరియా, జనత్ హుస్సేన్‌నగర్, ఇందుకూర్‌పేట, నెల్లూరు, మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, 524314., విస్తీర్ణం : 33 అంకణములు లేదా 264 చ.గజాలు., ఉత్తరం : రోడ్, దక్షిణం : ఇతరుల భూమి, తూర్పు : షేక్ ఖాజామొహిద్దీన్ మరియు షేక్ మీరా మొహిద్దీన్ యొక్క ఇల్లు, పడమర: సయ్యద్ జిలానీ యొక్క ఇల్లు.	లాంఛనప్రాయంగా 22, జనవరి 2025న స్వాధీనంలోకి తీసుకోబడినది
3	ఖాదర్ మస్తాన్ షేక్, నూర్జహాన్ షేక్ LP0000000013874	24-ఆగస్టు-24 రూ.2802248., 24-ఆగస్టు-24 నాటికి	సర్వే నెం. 333/1-2, 332/2-2, నెల్లూరు బిట్-2 యొక్క ప్లాట్ నెం. 113, వార్డు నెం.28, డోర్ నెం. 307 (డాక్యు. ప్రకారం సమీపంలో) మరియు 28/1/307 (ట్యాక్స్), 2వ వీధి, జాకీర్‌హుస్సేన్ నగర్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కిరణ్ ఇంటి మెడ్ స్కూల్ సమీపంలో, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, 524002.,విస్తీర్ణం : 7 అంకనములు లేదా 56 చ.గజాలు., ఉత్తరం : పఠాన్ రియాజ్ యొక్క ఇల్లు, దక్షిణం : షేక్ మగ్బూల్ జాన్ యొక్క షీటెడ్ హౌస్, తూర్పు : షేక్ మస్తాన్‌బీ యొక్క గుడిసె ఇల్లు, పడమర: లేఅవుట్ రోడ్.	లాంఛనప్రాయంగా 22, జనవరి 2025న స్వాధీనంలోకి తీసుకోబడినది
4	విజయమ్మ నెల్లూరు, నెల్లూరు ఆదిశేషారెడ్డి LP0000000010316	20-మే-24 రూ. 1415197., 15-మే-24 నాటికి	పట్టా నెం : 342, సర్వే నెం.309/01, మరియు 309 ఎఫ్‌సి, కోవూరు గ్రామం యొక్క వార్డు నెం. 11, డోర్ నెం. 11-327/1, అస్సెస్మెంట్ నెం. 5039, 3వ వీధి, శాంతినగర్, బుర్లవారి వీధి, కొత్తూరు, కోవూరు గ్రామం, పంచాయతీ మరియు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, పప్పిస్ స్కూల్ సమీపంలో, కోవూరు, ఆంధ్ర., ఉత్తరం : దార్ల ఉమాభాస్కర్‌కు అమ్మిన సైట్/ సెటిల్‌కు చెందిన ఎసిసి షీట్స్ షెడ్, దక్షిణం : నెల్లూరు ఆదిశేషారెడ్డి యొక్క సైట్/ కేతిరెడ్డి బలరామ్‌రెడ్డి యొక్క సైట్, తూర్పు : రాజా వీధి, పడమర: ఇరిగేషన్ కెనాల్.	లాంఛనప్రాయంగా 22, జనవరి 2025న స్వాధీనంలోకి తీసుకోబడినది
5	స్వర్గీయ శ్రీ కొండూరు చలమయ్య (మృతి చెందారు) వారి యొక్క చట్టబద్ధమైన వారసులు (దరఖాస్తుదారు), కొండూరు రాధమ్మ, భర్త: శ్రీ కొండూరు చలమయ్య (సహ-దరఖాస్తుదారు మరియు మృతి చెందిన దరఖాస్తుదారు యొక్క చట్టబద్ధమైన వారసులు) కొండూరు రమణయ్య, తండ్రి: స్వర్గీయ కొండూరు చలమయ్య (సహ దరఖాస్తుదారు మరియు మృతిచెందిన దరఖాస్తుదారు యొక్క చట్టబద్ధమైన వారసులు) , కొండూరు మనోహర్,త ండ్రి: స్వర్గీయ కొండూరు చలమయ్య (మృతి చెందిన దరఖాస్తుదారు యొక్క చట్టబద్ధమైన వారసులు) కొండూరు దీపికా, తండ్రి:శ్రీ కొండూరు చలమయ్య(మృతి చెందిన దరఖాస్తుదారు యొక్క చట్టబద్ధమైన వారసురాలు) LP0000000034925	19.జులై,2023 & 13,జులై, 2023 నాటికి రూ. 622380/-	సర్వే నెం. 63 5 సర్వే నివేదిక ప్రకారం, వార్డు నెం.02, డోర్ నెం.2 316 2 సమీపంలో, లక్ష్మీనారాయణపురం, పడుగుపాడు గ్రామం జి పి, కోవూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కోవూరు, పడుగుపాడు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, 524137, ఉత్తరం : పామంజి సత్యనారాయణ యొక్క ఇల్లు, దక్షిణం : రాజావీధి, తూర్పు : పామంజి చిన శేషయ్య, పడమర: రాజావీధి.	లాంఛనప్రాయంగా 22, జనవరి 2025న స్వాధీనంలోకి తీసుకోబడినది
6	బోడెద్దుల దయాకర్, బోడెద్దుల కౌసల్యమ్మ, బోడెద్దుల వెంగమ్మ LP0000000053124	18 అక్టోబర్,2024 & 17 అక్టోబర్,2024 నాటికి రూ. 1144813/-	పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, పొదలకూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, పొదలకూరు మండలం, విరూరు గ్రామ పంచాయతీ, విరువూరు గ్రామం, సర్వే నెం.288 దీనికి సత్సమానం, వార్డు నెం.07, డోర్ నెం.7-33, బూదిదలపాలెం ఏరియా, పాత అస్సెస్మెంట్ నెం.337,556(కొత్త) ఆర్సీసీ స్లాబ్ నివాసం, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్,524309, విస్తీర్ణం 26 అంకములు లేదా 208 చ.గ. సైట్, విస్తీర్ణం 640చ.అ. ఎసిసి బాత్‌రూమ్‌పై నిర్మితం, విస్తీర్ణం 60చ.గ. ఉత్తరం: దూపూరు శ్రీనివాసులు యొక్క నివాసం, దక్షిణం: బోడెద్దుల వెంకటేశ్వర్లు యొక్క నివాసం, తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు.	లాంఛనప్రాయంగా 23, జనవరి 2025న స్వాధీనంలోకి తీసుకోబడినది
7	పైడి హరికృష్ణ, పైడి నాగలషమ్మ LP0000000055725	24,ఆగస్టు,2024, 24,ఆగస్టు,2024 నాటికి రూ. 1088603/-	సర్వే.నెం.639/3, బ్లాక్ నెం.12, డోర్ నెం.12/125పక్కన, జిర్రవారి పాలెం, కలిగిరి గ్రామం, పంచాయతీ మరియు మండలం,ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కలిగిరి, నెల్లూరు,ఆంధ్రప్రదేశ్-524224. విస్తీర్ణం 60 అంకములు లేదా 480చ.గ. ఉత్తరం: బెత్తల పేరయ్య యొక్క స్లాబ్ నివాసం, దక్షిణం: ఉదయగిరి రోడ్డు వైపునకు కావలి, తూర్పు : బజార్, పడమర: జిర్ర పెద నాగిరెడ్డి యొక్క షీటెడ్ నివాసం.	లాంఛనప్రాయంగా 23,జనవరి 2025న స్వాధీనంలోకి తీసుకోబడినది
8	పైడి రమణమ్మ, పైడి నారాయణ LP0000000060406	20,సెప్టెంబర్,2024 & 16,సెప్టెంబర్,2024 నాటికి రూ.532894/-	సర్వే నెం.306,12వ బ్లాక్,డోర్ ,డోర్ నెం.12/54, అస్సెస్మెంట్ నెం.1125,గంధంవారిపాలెం,జిర్రవారి పాలెం, కలిగిరి గ్రామ పంచాయతీ మరియు నెల్లూరు, కలిగిరి మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కలిగిరి, నెల్లూరు,ఆంధ్రప్రదేశ్-524224. విస్తీర్ణం 20 అంకములు లేదా 36చ.గ. లేదా 164చ.గ. లేదా 137. ఉత్తరం: మూరెల్ల కాంతమ్మ యొక్క సైట్, దక్షిణం: పి.చిన్న కొండయ్య యొక్క నివాసం, తూర్పు: బజారు, పడమర:బజారు.	లాంఛనప్రాయంగా 23,జనవరి 2025న స్వాధీనంలోకి తీసుకోబడినది

తేది: 28-01-2025
ప్రదేశం: నెల్లూరు

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ కార్యాలయం : 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015,
బ్రాంచ్ ఆఫీస్: 51/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్‌నగర్, రెవిన్యూ కాలనీ,
వార్డ్ సం.51, విద్యుత్ భవన్ ఎదుట, ఆంధ్రాబ్యాంక్ పైన, కర్నూలు-518002.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanacc.com

అనుబంధం-4 **స్వాధీనత ప్రకటన** (స్థిర ఆస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. **హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (యాక్ట్ నం.54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తాన్ని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు పిలుపు నిస్తూ అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13 లోని ఉప సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు **భౌతికంగా స్వాధీనం** చేసుకున్నట్లు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

వ. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణఖాతా సంఖ్య	ఈ తేదీ నాటికి బకాయిలు మొత్తం	డిమాండ్ నోటీసు తేదీ	భౌతిక స్వాధీనత తేదీ
1	1.శ్రీమతి మన్నేపల్లి చంద్రమ్మ....రుణగ్రహీత, 2.శ్రీ మన్నేపల్లి కృష్ణయ్య .... సహ-రుణగ్రహీత, ఆర్/ఓ. డి.నం. 5-20, దొమ్మరపాలెం, ఎన్‌టిఆర్ కాలనీ, పవర్ స్టేషన్ దగ్గర, వెంకటగిరిటౌన్, తిరుపతి జిల్లా, ఎ.పి., పిన్ కోడ్: 524132. **రుణఖాతా సంఖ్య : AP/NLR/VERN/A000000280**	**28-05-2024 నాటికి రూ.65,85,633/- (అరవై ఐదు లక్షల ఎనభైఐదు వేల ఆరు వందల ముప్పైమూడు రూపాయలు మాత్రమే)**	**20/12/2021**	**23/01/2025**
	హామీగా పెట్టిన ఆస్తి వివరాలు (స్థిర ఆస్తి) : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వెంకటగిరి సబ్-జిల్లా, వెంకటగిరి మండలం, వెంకటగిరి మున్సిపాలిటీ మరియు పట్టణం, పెరియావరం గ్రామ ఖాతాలు, సర్వే నం.108/8, దొమ్మరపాలెం, డోర్ నం.5-33, కొత్తగా నిర్మించిన ఇల్లు. హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ఎం.కృష్ణయ్య స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఎం.కృష్ణయ్య స్థలం. ఈ సరిహద్దుల పరిధిలో 160 చదరపు గజాలు లేదా 20 అంకణముల ఖాళీ స్థలం మరియు ఇందులో అన్ని ఫిక్చర్లు, అనుభవహక్కులతో నిర్మిస్తున్న ఆర్‌సిసి భవనం (జి+1).			

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు పైన పేర్కొన్న బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/లు, హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ప్రదేశము: కర్నూలు, తేదీ : 23/01/2025 సం/-అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రహదారి భద్రత ప్రమాణాలు తప్పక పాటించాలి : పోర్టు సీఈవో సూచన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రోడ్డు భద్రత ప్రమాణాలు తప్పక పాటించి రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదానీ కృష్ణపట్నం పోర్ట్ సీఈవో జగదీష్ పటేల్ వెల్లడించారు. సోమవారం ఆదాని కృష్ణపట్నం పోర్ట్ లో రోడ్డు భద్రత వారోత్స వాలపై ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు కార్మికులు ప్రమాదాలను తగ్గించడానికి మెరుగైన నిర్ణ యాలు తీసుకోవాలని కోరారు. 36వ జాతీయ , రహదారి భద్రతా ప్రవర్తన ఎప్పుడూ పని ప్రదేశం నిష్క్రమణ ద్వారం వద్ద ముగియ కూడదని, కానీ ఉద్యోగులు, కార్మికులు వారి ఇళ్లకు చేరుకునే వరకు అది కొనసాగాలని సీఈఓ అన్నారు."కాబట్టి భద్రత జీవి తంలో అంతర్భాగంగా మారాలి ప్రవర్తన ఆధారిత భద్రత భద్రతా నిర్వహణ వ్యవస్థలకు పునాదిగా మారాలి" అని ఆయన అన్నారు. రహదారి భద్రతపై వివిధ రంగాలలో అవగాహన కల్పించడానికి కేపీల్ సెక్యూరిటీ అండ్ సేఫ్టీ బృందం ప్రచురించిన సేఫ్టీ పాకెట్ బుక్‌ను సీఈఓ విడుదల చేశారు.రహదారి భద్రతపై నిర్వహించిన డ్రాయింగ్ పోటీలో బాగా రాణించిన అదానీ విద్యా మందిర్, అదానీ వరల్డ్ స్కూల్ విద్యార్థులకు ఆన్‌లైన్ క్విజ్ పోటీలో బాగా రాణించిన ఉద్యోగులు, వ్యాపార సహచరులకు జగదీష్ పటేల్ బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోచీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాజన్ బాబు, వెంకటేష్ భాస్కర్, గణేష్ శర్మ, వేణుగోపాల్, మృత్యుంజయ్ రామ్, అనురాగ్ ద్వివేది, రమేష్ బాబు, బాలాజీ రామలింగం తదితరులు పాల్గొన్నారు.

రెండవ విడత ఉల్లాస్ శిక్షణ-ఏపిఎం రాధారెడ్డి

విశాలాంధ్ర- రాపూరు: రాపూరులోని వెలుగు కార్యాలయ సమావేశ హాలులో ఉల్లాస్ 2 వ విడత శిక్షణ కార్యక్రమం ఏపిఎం రాధా రెడ్డి అద్వార్యాంలో ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారిణి భవాని అధ్యక్షతన జరిగింది. పోదుపులో వున్న వారికి ఉల్లాస్ ద్వార 92 సెంటర్లలో 920 మంది చదువుతున్నారు. ప్రతి సెంటర్లలో చదివించాలన్నారు. సాయంత్రం 5 నుండి 7గంటలు కాని 6 నుండి 8 గంలో 2 గం చదువు చెప్పాలన్నారు. వారికి కావలసిన స్టేషనరి,బ్లాక్ బోర్డు,చాక్ పీసులు, సంబంధించిన స్టైషనరి అందశారు. వీరికి మార్చి 19వ తేదీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలుగు కార్యాలయ సిబ్బంది పోదుపు సంబంధిత అధికారులు,గ్రూప్ లీడర్లు సంభందిత మహిళలు పాల్గొన్నారు.

అనుమతి లేని కట్టడం కూల్చివేత

విశాలాంధ్ర -నెల్లూరు టౌన్ : నెల్లూరు కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతి లేని కట్టడాలపై కొరడా ఝుళిపించారు. నెల్లూరు బాలాజీ నగర్‌లో సిపిఎం కార్యాలయం సమీపంలో ఓ వ్యక్తి రెండంతస్తుల భారీ భవనం నిర్మించాడు. అది ప్రభుత్వ స్థలమని విమర్శలున్నాయి. ఆ వ్యక్తి గత ప్రభుత్వంలో వైసీపీలో అంటకాగాడు. అధికారం అండ చూసుకుని ఎలాంటి అనుమతులు లేకుండా భారీ భవనం నిర్మించాడు. ఆ భవనంపై పలు ఫిర్యాదులు రావడంతో సోమవారం నగరపాలక సంస్థ అధికారులు దానిని కూల్చివేశారు. ఇటీవల కాలంలో నెల్లూరు నగరంలో భారీ భవంతులు కూల్చివేయడం ఇదే మొదటి సారి.

మర్రిపాడు ఎస్ఐకు ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందజేత

విశాలాంధ్ర -మర్రిపాడు. విధి నిర్వహణలో మెరుగైన సేవలు అందించినందుకు ఉత్తమ అధికారిగా మర్రిపాడు ఎస్సై శ్రీనివాస రావుకు గణతంత్ర దినోత్సవం నాడు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.మండల పరిధిలోని పలు ముఖ్యమైన నేరాల విషయంలో వేగవంతంగా పరిష్కరించి, ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఎస్ఐ శ్రీనివాసరావుకి ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఎస్ఐ ప్రశాంసా పత్రం అందుకోవడం పట్ల మండలం లోని ప్రజలు హార్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉత్సాహంగా శ్రీనివాస జూనియర్ కళాశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర -కావలి : కళాశాల 10వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం జమ్మలపాలెం ఎస్ వి ర్ కళ్యాణ మండపంలో ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి..విద్యార్థులు తమ లోపాలను సరిదిద్దుకొని కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే జీవితం సుఖమయం అవుతుందని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన జలదంకి మండలం జమ్మలపాలెం స్ వి ర్ కళ్యాణ మండపంలో శ్రీనివాస జూనియర్ కళాశాల 10వ వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కు విద్యార్థులు,ప్రిన్సిపాల్,అధ్యాపకులు,సిబ్బంది ఘన స్వాగతం పలికారు. విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదగా స్కాలర్ షిప్ అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. కావలి నియోజకవర్గ అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కోరారు..ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్,అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో ముమ్మరంగా పశు ఆరోగ్య శిబిరాలు

విశాలాంధ్ర- రాపూరు: మండలంలో పశుసంవర్ధక శాఖ తరఫున సిద్దవరం, తుమాయ గ్రామలలో పశు అరోగ్య శిభిరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాడిపశువులకు,దూడలకు నట్టల నివారణ కార్యక్రమం, గొర్రెలు, మేకలకు షిప్ పాక్స్, గాట్ ఫాక్స్ వ్యాక్సిన్ వేశారు. పశువులకుచూడు పరీక్షలు, ఎదకు రాని పశువులకు చికిత్స, కోళ్ళు, మేక, గొర్రె పిల్లలకు చికిత్స చేసారు. సిద్దవరం గ్రామంలో క్యాంపునకు ఎం. మధురెడ్డి, రాపూరు అసిస్టెంట్ డైరెక్టర్ డా: ఎం వి.అనిల్‌కుమార్, రమణయ్య జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్, ఏహెచ్ ఏ,లు పాల్గొన్నారు. తుమామ గ్రామంలో క్యాంపునకు గ్రామ సర్పంచ్ పైడిపూల చంద్రమోహన్ ప్రారంభించారు. ఈ క్యాంపులో డాక్టర్ సుబ్రజ 4 వెటర్నరీ డిస్పెన్సరీ, సంక్రాంతిపల్లె, వారి ఏహెచ్ఏల సిబ్బంది ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో 132 పెద్ద పశువులకు, 97 దూడలకు నట్టల నివారణ చేశారు. 1300 గోర్రెలకు షిప్ పాక్స్ వ్యాక్సిన్ వేశారు. 42 మంది రైతులు హజరై లబ్ది పొందారు.

ప్రతి రైతు ఈక్రాప్ నమోదు చేయించుకోండి

విశాలాంధ్ర-జలదంకి : ప్రతి రైతు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని జలదంకి మండలం వ్యవసాయ అధికారిని శైలజ రైతులకు విజ్ఞప్తి చేశారు. పండించిన పంటలను ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకోవాలంటే ఈక్రాప్ తప్పనిసరి అని ఆమె తెలిపారు. ఆధార్ కార్డు, పట్టాదారు పాసు బుక్కు లేదా వన్ బి అడంగులు, బ్యాంకు పాసుబుక్కులతో రైతు సేవా కేంద్రాల వద్దకు వచ్చి ఈ క్రాపు నమోదు చేయించుకోవాలని ఆమె జలదంకి మండల రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.

వడ్లపూడిలో పశు వైద్య శిబిరాలు

విశాలాంధ్ర -మనుబోలు: రాష్ట్ర ప్రభుత్వం పశువర్ధ పశుసంవర్ధక శాఖ ప్రతిష్టాత్మకంగా ముందస్తు ప్రణాళిక రాష్ట్రంలోనే ప్రతి గ్రామంలో పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని బస్సు వైద్యాధికారి డాక్టర్ మహమ్మద్ షరీఫ్ తెలిపారు. ఈ శిబిరాలను రైతులు ఉపయోగించుకోవాలన్నారు. పశువులకు ఉచిత వైద్య పరీక్షలు మందులు సరఫరాతో గ్రామస్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం మనుబోలు మండలం వడ్లపూడిలో నిర్వహించారు. శిబిరంలో భాగంగా మొత్తం 43 పశువులకు సాధారణ చికిత్సలు, గేదెలు, ఆవులకు చూడి పరీక్షలు నిర్వహించి పునరుత్పత్తి సమస్యలున్న 29 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స చేశారు. 162దూడలకు, 153 పెద్ద పశువులకు, 254 గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు తాగించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ భారత్ ట్రస్ట్ మండవ ఫౌండేషన్ వారు డా. వి. శ్రీనివాసులు నాయుడు ఉచిత పశు వైద్య శిబిరం, రైతు సదస్సును ఏర్పాటు చేశారు. పశు ఆరోగ్య నిర్వహణకు రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించి, పశు వ్యాధుల వ్యాప్తిని నివారించడానికి వ్యాధి నిరోధక టీకాలతో జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు పశువైద్య అధికారి డా. మహమ్మద్ షరీఫ్ తెలిపారు. కార్యక్రమంలో వడ్లపూడి సర్పంచ్ పల్లెటి రమాదేవి, ధనేకుల రఘురామ నాయుడు, గ్రామ రైతులు, పశువైద్య సిబ్బంది సుధాకర్, కల్యాణి, పవన్, మస్తానయ్య పాల్గొన్నారు.

శ్మశాన వాటికను ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కలెక్టర్‌కు యానాదుల సంక్షేమ సంఘం వినతి రాపూరు మండలం గుండవోలు గ్రామ కండలేరు పునరావాస కేంద్రంలో ఎస్సీ,ఎస్‌టి పేదలకు శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో కలెక్టర్ ఆనంద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 600 కుటుంబాల వారు శ్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని పలు మార్లుఎం ఆర్‌ఓ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు.కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య జిల్లా అధ్యక్షులు మానికల మురళీ, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, నాగరాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

రుణాలు కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి :ఎంపీడీవో

విశాలాంధ్ర-గుడ్లూరు:మండలంలోని వెనుకబడిన తరగతులకు చెందిన కులాల వారికి బీసీ కార్పొరేషన్, ఇతర కార్పొరేషన్ల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వారికి జీవనోపాదులు మెరుగు పరిచేందుకు సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు అందజేసేందుకు ఈ నెల 28వ తేదీన ఓబిఎంఎంఎస్ సైట్ ఓపెన్ అవుతుందని ఎంపీడీవో వై వెంకటేశ్వరావు తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు నిర్దేశించిన లక్ష్యం మేరా రుణాలను అందజేయడం కొరకు అర్హులైన దరఖాస్తుదారులు వారి దరఖాస్తులను ఏపీ ఓబిఎంఎంఎస్ పోర్టల్ నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులు కులం సర్టిఫికెట్, పుట్టిన తేదీ సర్టిఫికెట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్, సెల్ ఫోన్ నెంబర్ తీసుకుని ఆన్లైన్ సెంటర్‌లో గాని సమీప సచివాలయంలో గాని దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడివో తెలిపారు.

వ్యక్తిగత కారణాలతో విజయోత్సవ పాదయాత్ర చేయలేకపోతున్నా : గద్దె

విశాలాంధ్ర-కొండాపురం : రెండు సంవత్సరాల క్రితం నా "జన్మస్థానం టూ దేవస్థానం (1.0)" మొక్కు పాదయాత్రను ఉదయగిరి నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గద్దె రామకృష్ణ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సంకల్పించుకున్న (మొక్కుకున్న) విధంగానే...ఇటీవల ఉదయగిరి ప్రజల ఆశీస్సులతో చంద్రబాబు నాయుడును 4వ సారి ముఖ్యమంత్రిని కాకర్ల సురేష్‌ని ఉదయగిరి శాసనసభ్యులుగా గెలిపించుకున్నామన్నారు.ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగురవేసుకున్నం దుకు" విజయోత్సవ పాదయాత్ర" ను చేపట్టాలని నిర్ణయించామన్నారు. తిరిగి మా పంచాయతీ సత్యవోలు (నాగారపమ్మ దేవస్థానం) నుంచి మాలకొండ (శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నారసింహ స్వామి దేవస్థానం) వరకు అన్న కాకర్ల సురేష్ ఆశీస్సులతో చేయవలసి ఉన్నప్పటికీ...నా వ్యక్తిగత వృత్తి పరమైన కారణాలతో ఈ "విజయోత్సవ పాదయాత్ర" ప్రస్తుతానికి చేయలేకపోతున్నాను. కాలం సమయం అనుకూలించినపుడు సమీప భవిష్యత్లో ఈ విజయోత్సవ పాదయాత్రను...అన్న కాకర్ల సురేష్ ఆశీస్సులు అందరి సహకారాలతో చేస్తానని పేర్కొన్నారు.

భూమి కోసం అక్కమాపురం గ్రామస్థుల ఆందోళన

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలంలోని జోరెపల్లి పంచాయితీ పరిధి లోని అక్కమాంబపురం గ్రామస్తులు సోమవారం రాపూరు తహసీల్దారు కార్యాలయ ఆవరణలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. గ్రామానికి చెందిన సర్వే నెంబరు 67లో దాదాపు 200 ఎకరాల మేత పోరం బోకు భూములలో 160 ఎకరాల భూమిని పేదలకి గతంలోనే ప్రభు త్వం పట్టాలు పంపిణీ చేసిందన్నారు.మిగిలిన 40 ఎకరాల భూమిని కూడా భూమిలేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వాల్సిందిగా కోరారు. అలా కాకుండా స్థానికేతరులకు భూమిని కేటాయిస్తే గ్రామస్తులు ఒప్పుకొనే పరిస్థితి లేదన్నారు. గ్రామానికి చెందిన వంగపాటి అంకయ్యకి 10 ఎకరాల పట్టా భూమి ,5 ఎకరాల పట్టా లేని భూమి వెరసి 15 ఎకరాల భూమి ఉండగా మళ్ళీ 2 ఎకరాల భూమిని కేటాయించడం సరి కాదన్నారు.అలాగే వేరే గ్రామా లకు చెందిన వారికి మా గ్రామ భూ మలని కేటాయిచడం కూడా వ్యతిరేకిస్తున్నామని ఈ మేరకు తహసీల్దారుకు వినతి పత్రం అందజేశామని అక్కమాపురం గ్రామస్తులు తెలిపారు.